క్లుప్తంగా

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ధర్పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ కెరియర్ గైడెన్స్ విభాగం, మహిళ సాధికారికతా విభాగాల ఆధ్వర్యంలో 'ఆర్థిక అక్షరాస్యత కార్యశాలపై' సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్క విద్యార్థి తమ వంతు బాధ్యతగా పొదుపు చేసుకోవాలని సూచించారు.అనంతరం ఆర్‌బీఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. అధ్యాపకులు శ్రీరామ్, ప్రభాకర్, రవిరాజ్, కుమారస్వామి, శారద, గంగాధర్, రామ్ చందర్, సంజీవ్, పద్మ, సరిత పాల్గొన్నారు.

బాలల హక్కులపై..

డిచ్‌పల్లి: మండలంలోని వెస్లీనగర్ తండాలో సోమవారం మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కులు, మహిళల రక్షణ, లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన సమవేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు పలు అంశాలపై తండావాసులకు అవగాహన కల్పించారు. డీసీపీవో చైతన్య కులకర్ణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బుజ్జి, అంగన్‌వాడీ సిబ్బంది కమల, కళ్యాణి పాల్గొన్నారు.

దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వాలి

సిరికొండ: రైతులు పండించిన సన్న వడ్లకే కాకుండా దొడ్డు రకం వడ్లకు కూడా రూ. 500 బోనస్ ఇవ్వాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బాకారం గంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు సంఘం ఆధ్వర్యంలో సోమవారం వారు తహసీల్దార్ రవీంధర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. అన్ని రకాల పంటలకు మద్దతు ధర కల్పించాలని కోరారు. రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. రాజన్న, రమేష్, నడ్పెన్న, సంతోష్, శ్యాంరెడ్డి, ఊశన్న తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ నాగారం: నగరంలో సోమవారం వినాయక పద్మశాలి ఐక్యవేదిక' (వినాయక నగర్ 8 తర్ప సంఘాల సమూహం) సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా గుడ్ల భూమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా పెంట ధనంజయ్, కోశాధికారిగా పగిడిమారి యాదగిరి, ఉపాధ్యక్షులుగా కొండ గంగాచరణ్, చింత మురళి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా మచ్చ రవీందర్, సహాయ కార్యదర్శులుగా గజ్జల శంకర్, పెంటి సత్యనారాయణ, అలాగే సలహాదారులుగా రాపెల్లి గురుచరణం, గుజ్జేటి వెంకట నర్సయ్య, చింత శంకరన్న ఎన్నికయ్యారు. అనంతరం వారు ప్రమాణ స్వీకారంచేశారు. అలాగే ప్రతి తర్ప నుంచి ఇద్దరిని కార్యవర్గ సభ్యులుగా తీసుకుని పూర్తి కార్యవర్గంను ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు.


సీపీఎం జిల్లా కమిటీ..

నిజామాబాద్ సిటీ: సీపీఎం జిల్లా కమిటీ కార్యదర్శిగా రమేష్‌బాబు 3వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఈనెల 26, 27న జరిగిన పార్టీ జిల్లా మహాసభల్లో ఆయనను, జిల్లా కమిటీని 14మందితో ఎన్నుకున్నారు. కార్యదర్శివర్గ సభ్యులుగా పెద్దివెంకట్ రాములు, నూర్జహాన్, శంకర్ గౌడ్, వెంకటేష్, నాగన్నలు సభ్యులుగా వేషాల గంగాధర్, నన్నేసాబ్, జంగం గంగాధర్, సుజాత, గంగాధర్, విగ్నేష్, సురేష్, రా మ్మోహన్ రావులను ఎన్నుకున్నారు. అలాగే మహా సభలు విజయవంతం అయ్యాయని అన్నారు. సభల్లో పలు అంశాలను చర్చించినట్లు తెలిపారు.

జిల్లాస్థాయి సైన్స్ సెమినార్

నిజామాబాద్అర్బన్:నగరంలోని బోర్గాం ఉన్నత పాఠశాలలో సోమవారం వర్చువల్‌గా జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ నిర్వహించారు. ఇందులో 25 మంది విద్యార్థులు వివిధ మండలాల నుంచి పాల్గొన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రయోజనాలు-సమస్యలు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. కోటగల్లి ఉన్నత పాఠశాలకు చెందిన దీకొండ చంద్రజ (9వ తరగతి) మొదటి స్థానంలో నిలిచింది. నేడు హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సెమినార్‌లో పాల్గొంటారన్నారు.జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



సుభాష్‌నగర్: నగరంలోని కలెక్టరేట్‌లో సోమవారం డీఎస్‌వో అరవింద్‌రెడ్డి కేంద్ర వినయోగదారుల హక్కుల పరిరక్షణ అథారిటీ(సీసీపీఏ)కి సంబంధించిన సమాచార కరపత్రాలను ఆవిష్కరించారు. వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు జగిత్యాలలో సీసీపీఏ వినియోగదారుల చైతన్య కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమితి అధ్యక్ష, కార్యదర్శులు అనిల్‌కుమార్, ప్రవీన్, నాయకులు వర్మ, రత్నాకర్, రామనాథం, పాల్గొన్నారు.

చెక్కుల మంజూరులో జాప్యం సరికాదు

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- నగరంలో బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరులో జాప్యం చేయడం సరికాదని, వెనువెంటనే ఆర్థికసాయాన్ని అందించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం 145 మంది బాధిత కుటుంబాలకు రూ.41,75,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ధన్‌పాల్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోనే అత్యధికంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఈ నియోజకవర్గానికి వచ్చాయని తెలిపారు. బాధితులు దరఖాస్తులు అందించిన వెంటనే క్యాంపు కార్యాలయం నుంచి సెక్రటేరియట్‌కు పంపిస్తున్నామన్నారు. కానీ ప్రభుత్వం చెక్కుల మంజూరీలో జాప్యం చేస్తుందని, తద్వారా బాధిత కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల జాప్యం, నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తానని పేర్కొన్నారు. అలాగే సీఎంఆర్ఎఫ్ మొత్తంలో 50శాతం చెల్లించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, ఈవిషయమై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తానన్నారు. కార్పొరేటర్లు న్యాలం రాజు, మల్లేష్ యాదవ్, పంచరెడ్డి ప్రవళిక, సాయివర్ధన్, సుక్క మధు, మెట్టు విజయ్, మాస్టర్ శంకర్, ఇప్పకాయల కిషోర్, నిచ్చెంగ్ కృష్ణ, పోలీస్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్



ఇందల్వాయిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి..



వినతిపత్రం అందజేస్తున్న మిట్టపల్లి వీడీసీ సభ్యులు

ఇందల్వాయి: బీఆర్ఎస్ పార్టీ డ్రగ్స్‌కి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి విమర్శించారు. మండలంలోని చంద్రాయన్‌పల్లి, రూపాయితండాలలో సోమవారం ఆయన పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్ బామ్మర్ది ఫామ్ హౌస్‌లో పోలీస్ తనిఖీల్లో పట్టుబడ్డ డ్రగ్స్ విదేశీ మద్యమే ఇందుకు నిదర్శమన్నారు. కవిత లిక్కర్ స్కామ్‌కి ఇది అదనపు బలం చేకూరుస్తుందన్నారు. కేసీఆర్ కుటుంబం మొత్తం మద్యం, డ్రగ్స్ కుంభకోణాల్లో ఉందని విమర్శించారు. మరో రెండు రోజుల్లో నియోజవర్గంలో ధాన్యం కొనుగోల్లు ప్రారంభమవుతాయని తెలిపారు. నాయకులు నవీన్‌గౌడ్, శేఖర్‌గౌడ్, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, కంచెట్టి గంగాధర్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

కబ్జాదారుడిపై చర్యలు తీసుకోవాలి..

డిచ్‌పల్లి: ప్రభుత్వ భూమిని ఆక్రమంగా కబ్జా చేసిన బీఆర్ఎస్ నాయకుడు, రేషన్ డీలర్ ఒడ్డెం నర్సయ్యపై చర్యలు తీసుకోవాలని మండలంలోని మిట్టాపల్లి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వారు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అనంతరం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. వీడీసీ అధ్యక్ష, కార్యదర్శులు బాలగంగాదర్, కిషన్, కోశాధికారి ప్రదీప్, సభ్యులు బంగ్లా నారాయణ, హబీబ్ ఖాన్, శ్రీనివాస్, లింబాద్రి, సాయికుమార్, చిన్న నర్సయ్య తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ మాజీ ఎంపీటీసీ మోతె భూమన్న అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని సోమవారం ఎమ్మెల్యే భూపతిరెడ్డి పరామర్శించారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, అమృతాపూర్ గంగాధర్, పాలసాని శ్రీనివాస్, రాంచందర్ గౌడ్, షాదుల్లా, దత్తాద్రి తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



డిచ్‌పల్లిలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

డిచ్‌పల్లి/మోపాల్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు పలు మండల కేంద్రాల్లో సోమవారం స్థానిక తహసీల్దార్లకు వారు వినతిపత్రాలు అందజేశారు. తపస్ జిల్లా బాధ్యులు రాజేష్ నేతృత్వంలో డిచ్‌పల్లి తహసీల్దార్ ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మోపాల్‌లో జిల్లా ప్రధానకార్యదర్శి భట్టు బద్రినాత్ డిప్యూటీ తహసీల్దార్ సరితకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... డీఏ, పీఆర్సీ పెండింగ్ బిల్లుల పరిష్కారం కోరుతూ చేపడుతున్న దశల వారి ఉద్యమంలో భాగంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఇవ్వాల్సిన ఐదు డీఏలలో మొక్కుబడిగా ఒక డీఏ ఇవ్వటం అన్యాయమన్నారు. వెంకట్రామ్ యాదవ్, రమేష్, గోవర్ధన్, తిరుపతి, రామానుజాచారి, మహేశ్వర్‌రెడ్డి, చెన్న రమ్య పాల్గొన్నారు.

బాపురెడ్డికి ఘన నివాళి



నిజామాబాద్ సిటీ/ఖలీల్ వాడి: నగరంలోని ప్రముఖ వైద్యుడు బాపురెడ్డి ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లో మృతిచెందాడు. సోమవారం హైదరాబాద్‌లోని బాపురెడ్డి నివాసంలో ఆయన పార్థివదేహానికి పలువురు వామపక్ష నాయకులు పుష్పగుచ్ఛం వేసి, నివాళులు అలర్పించారు. నాయకులు ప్రభాకర్, దేవారం, గైని గంగారాం, గోపాల్‌శర్మ ఉన్నారు. అలాగే నగరంలోని ఆఫీసర్స్ క్లబ్‌లో బాపురెడ్డి సంతాప సభ నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. క్లబ్ సభ్యులు సత్య నారాయణ, వెంకట్ రాములు, గంగా కిషన్, ఈగ గంగారెడ్డి, దేవిదాస్, భూపాల్ రెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డి, సాయిలు, శ్రీనివాస్, రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీ సమస్యలు పరిష్కరించండి



తెయూ వీసీ యాదగిరిరావుకు వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, అవినీతికి తావులేకుండా చూడాలని పీడీఎస్‌యూ నాయకులు కోరారు. ఈమేరకు సోమవారం తెయూ పీడీఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో వారు వీసీ యాదగిరి రావును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కబ్జాకు గురవుతున్న యూనివర్సిటీ భూములను కాపాడాలన్నారు. బాలికల హాస్టల్ పనులు త్వరగా ప్రారంభించాలన్నారు. విద్యార్థుల నుంచి భోజన చార్జీలు వసూలు చేయవద్దన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఉపాధ్యక్షుడు ప్రిన్స్, నాయకులు రవీందర్, జయంతి, అక్షయ్, బిందు, ఆకాష్, మోహిత్, విజయ్, నితిన్, హన్మాండ్లు, రాకేష్, చందు, తరుణ్, సాయి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్స్ ఆవిష్కరణ

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో సోమవారం శోధ్ బ్రోచర్స్‌ను వీసీ యాదగిరిరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నవంబర్ 8, 9తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న జోనల్ రీసెర్చ్ స్కాలర్ కాన్క్లేవ్ ఆన్ రీసెర్చ్ ఫర్ రేడియంట్ భారత్' (శోధ్)ను పరిశోధన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ సుధాకర్‌గౌడ్, తెయూ పబ్లికేషన్స్ డైరెక్టర్ సత్యనారాయణ, ప్రతిజ్ఞ, నారాయణగుప్తా తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను ఆశ్రయించవద్దు



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: రైతులు పంట విక్రయాలకు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి సూచించారు. నిజామాబాద్ జిల్లా సహకార సంఘం పరిధిలోగల సాయినగర్ నందన్‌రెడ్డి గెస్ట్‌హౌస్ వద్ద ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంను సోమవారం నిజామాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రవీందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయ చైర్మన్‌ను సొసైటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి సన్మానించారు. అగ్రికల్చర్ ఆఫీసర్ మహేందర్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంతో పాటు గడ్కోల్, పెద్దవాల్గోట్, కొండాపూర్, వర్జన్‌తండా, మెట్టు మర్రి తండాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీడీ రవీంధర్ సోమవారం ప్రారంభించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి, నాయకులు దేగాం సాయన్న, ఎర్రన్న, నర్సారెడ్డి, చందర్‌నాయక్, ఏఎంసీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి, జలంధర్, డీపీఎం సాయిలు, ఏపీయం కిరణ్, సీసీలు సత్యానంద్, నర్సయ్య, రాజేంధర్, స్వామి, శ్యామల, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

'మాజీ మంత్రి వ్యాఖ్యలు అర్థరహితం'



నిజామాబాద్ సిటీ: రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు నాణ్యమైన చేపపిల్లలు సరఫరాచేయడం లేదంటూ మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్‌పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ మత్స్యకార చైర్మన్ పసుల శ్రీనివాస్ మండిపడ్డారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో మత్స్యకారులకు సరఫరా చేసిన చేపపిల్లలు నాణ్యత లేకపోవడంతోపాటు కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని అన్నారు. ఆలస్యమైనా కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన చేప పిల్లలనే సరఫరా చేస్తోందని అన్నారు. జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో గంగపుత్రులకు సంబంధించిన రూ. కోట్ల ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా కాపాడామని గుర్తు చేశారు. అర్సపల్లిలోని 4.5 ఎకరాల స్థలంలో మత్స్యకారుల కోసం ఫిష్ కాంప్లెక్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. సమావేశంలో గంగపుత్ర సంఘం నాయకులు పసుల శ్రీనివాస్, అన్నయ్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రీడాపోటీలు

మోపాల్: మండలంలోని కంజర్ బీసీ గురుకులం క్రీడా ప్రాంగణంలో ఉమ్మడి జిల్లా బాలుర అండర్ 14, 19 క్రీడాపోటీలు సోమవారం రెండోరోజు కొనసాగాయి. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్యారం, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. అన్ని క్రీడల్లోనూ పలు జట్లు సెమీ ఫైనల్, ఫైనల్స్ వరకు చేరుకున్నాయి. మంగళవారం పోటీలు ముగుస్తాయని ఆర్‌సీఓ సత్యనాథ్‌రెడ్డి తెలిపారు. అసిస్టెంట్ ప్రిన్సిపాల్ మురళి, ఇన్‌ఛార్జి పీడీ రంజిత్, పీఈటీలు, పీడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

నిజామాబాద్ రూరల్: మండలంలోని కొండూరు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల పశువైద్యాధికారి బాబురావు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. సిబ్బంది భాస్కర్, శ్రీనివాస్, సత్యలింగం, సజ్జద్, గోపాలమిత్ర యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కమిషన్‌కు సమస్యలను విన్నవించుకోవాలి



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని నూతన కలెక్టరేట్‌కు బీసీ కమిషన్ సభ్యులు వస్తున్నందున జిల్లాలోని బీసీ కుల సంఘాల నాయకులు కలిసి తమ సమస్యలను విన్నవించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. నగరంలోని సంఘ కార్యాలయంలో సోమవారం వారు మాట్లాడారు. క్షేత్రస్థాయిలో బీసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక స్థితిగతులను రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ సంఘాలు తమ తమ డిమాండ్లను సమస్యలను వినతిపత్రాల ద్వారా కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. మనకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు రావాలంటే బీసీ కమిషన్‌కు సమస్యలను విన్నవించాలన్నారు. నాయకులు నరాల సుధాకర్, బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, పోల్కం గంగాకిషన్, దర్శనం దేవేందర్, కరిపే రవిందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత, రంగన్న, చంద్రకాంత్, సంజీవి, సాయి బసవ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సెపక్‌తక్రా రాష్ట్ర జట్టుకు ఎంపిక



సాత్విక్, భవిక్

నిజామాబాద్‌నాగారం: సెపక్‌తక్రా రాష్ట్ర జట్టుకు జిల్లాకు చెందిన క్రీడాకారులు సాత్విక్, భవిక్ ఎంపికయ్యారని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కేశవేణ, కార్యదర్శి గాదారి సంజీవరెడ్డి తెలిపారు. ఈ నెల 27న హైదరాబాద్‌లోని విక్టర్ ప్లే మైదానంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో సాత్విక్, భవిత్ ఉత్తమ ప్రతిభకనబర్చి ఎంపికయ్యారని, త్వరలో కేరళ రాష్ట్రంలో నిర్వహించనున్న టోర్నీలో పాల్గొంటారన్నారు. ఎంపికైన క్రీడాకారులను అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గంగారెడ్డి, కోచ్ చామకుర బాగారెడ్డి, దీపిక, సతీశ్‌రెడ్డి, సామ ప్రతాప్, మీసాల ప్రశాంత్ అభినందించారు.

నైపుణ్య శిక్షణపై అవగాహన

నిజామాబాద్ అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ దేశ్‌పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,500	వెండి(కిలో)	1,02,000
22 క్యారెట్స్	75,202		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	40	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	60	80	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
బీర్నీసుకాయ	80	120	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	లగ్గం(తెలుగు)-10.40,4.40 విశ్వం(తెలుగు)-1.30 7.30 వేట్టయన్(తెలుగు)-10.40
స్క్రీన్-2	వెనమ్-ది (తెలుగు-3డీ)-11.00, 1.45,7.35 వెనమ్-ది(ఇంగ్లీష్-3డీ)-4.35, 10.35
స్క్రీన్-3	వేట్టయన్ - 1.35 పొట్టేల్(తెలుగు)-4.40,10.40 దేవర-పార్ట్-1(తెలుగు)-7.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (3డీ తెలుగు)-11.25,2.00 వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (3డీ ఇంగ్లీష్)-4.35,7.10,9.45
స్క్రీన్-2	నరుడి బ్రతుకు నటన (తెలుగు)-1.05 దేవర(పార్ట్-1)- తెలుగు=4.00 జనక అయితే గనక(తెలుగు)-7.35 విశ్వం(తెలుగు)-10.35
స్క్రీన్-3	జనక అయితే గనక (తెలుగు)- 1.20 7.30 పొట్టేల్(తెలుగు)-4.20 10.25
స్క్రీన్ -4	ఎంత పనిచేస్తివ్ చంటి -11.00 లగ్గం(తెలుగు)-1.55 7.50 సముద్రుడు(తెలుగు)-4.45 వేట్టయన్(తెలుగు)-10.40
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	పొట్టేల్ (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	వెనమ్ (తెలుగు)

సంక్షిప్తం

కోర్టులో అన్నదానం



ఖలీల్‌వాడి: నగరంలోని జిల్లా కోర్టులో సోమవారం నిజామాబాద్ రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ కుమారుడు దేవాన్స్ జన్మదినం సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల నిర్వహించారు. ఎవరైనా తమకు అనుకూలమైన రోజులలో, శుభ దినాలలో అన్నదానం చేయడం అలవర్చుకోవాలని వారు కోరారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సూపరింటెండెంట్ పురుషోత్తంగౌడ్, బార్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వసంత్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్‌కుమార్ సుభేదార్ తదితరులు పాల్గొన్నారు


నియామకం

నిజామాబాద్ రూరల్: తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జిల్లాకు చెందిన కవి, రచయిత ప్రేమ్‌లాల్ నియమితులయ్యారు. ఈమేరకు సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు సతీష్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు.

నాటక రంగాన్ని కాపాడుకోవాలి

నిజామాబాద్ రూరల్: కనుమరుగైపోతున్నా నాటక రంగానికి తిరిగి పూర్వ వైభవం తీసుకవచ్చి భావి తరాలకు నాటక రంగాన్ని పరిచయం చేసి కాపాడుకోవాలని నాటక ప్రయోక్త శ్రీపాద కుమార శర్మ అన్నారు. నగరంలో సోమవారం నిర్వహించిన నాటకరంగ కళాకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలోనే నాటకరంగ సంస్థలచే శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. స్నేహ మయి ప్రకాష్, చిరంజీవాచార్యులు, సాయన్న, మంతెన రాజేశ్వర్, కళాధర్,సుభాష్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు

రాష్ట్ర వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యుడికి అభినందన



నిజామాబాద్ సిటీ: పీసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్‌ను సోమవారం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. రాష్ట్రస్థాయి పదవి రావడం పట్ల ఆయనకు వారు శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ నీలిరాంచందర్, బుజ్జన్న, రామకృష్ణ తదితరులున్నారు.


108 అంబులెన్సులో ప్రసవం

నిజామాబాద్‌నాగారం: సారంగపూర్ గ్రామానికి చెందిన గర్భిణి శివానికి ఆదివారం రాత్రి పురిటినొప్పులు రావడంతో 108అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఆమెను వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రసవించింది. అనంతరం తల్లి, బిడ్డను ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

ఉషూ క్రీడాకారుడికి..

మోపాల్: మోపాల్ గ్రామశివారులోని ప్రెసిడెన్సీ ఉన్నత పాఠశాల విద్యార్థి తాడూరి సాయిదీక్షిత్ అంతర్జాతీయ ఉషూ క్రీడాపోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి కాంస్య పతకం సాధించారు. ఈసందర్భంగా సోమవారం విద్యార్థిని డైరెక్టర్ నల్ల శ్రావ్య, చైర్మన్ శమంత, ప్రధానోపాధ్యాయులు పవన్‌కుమార్ అభినందించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలు విడుదల



నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒకటవ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్‌రాంమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి అరుణ ఈ ఫలితాలను విడుదల చేశారు. ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, బీఎల్ఐఐ, ఎస్సీ రెండవ సెమిస్టర్ రెగ్యులర్ ఫలితాల్లో 74.93 శాతం ఉత్తీర్ణతనమోదైనట్లు ఆయన తెలిపారు. ఫలితాలను కళాశాల వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చునన్నారు.

ప్రతిభ పురస్కారాల ప్రదానం

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని ఐటీఐ మహిళా కళాశాలలో వృత్తివిద్యా కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థినులకు సోమవారం ప్రతిభ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు పాల్గొనగా ఉపాధ్యాయులు ఆయనను సన్మానించారు. ప్రిన్సిపల్ మల్లయ్య, గంగారాం మెమోరియల్ ట్రస్టు నిర్వహకుడు నరేష్‌బాబు, ఎస్ఈ రవీందర్, బాయ్స్ ప్రిన్సిపల్ యాదగిరి, తాడ్వాయి ఐటీఐ ప్రిన్సిపల్ శివరాం, కోఆర్డినేటర్ ఉమాదేవి పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

ఖలీల్‌వాడి: ఎంఐఎం నాయకుడు, ఎంపీ, అసదుద్దీన్ ఒవైసీ ఫోటోను సోషల్ మీడియాలో అసభ్యంగా వైరల్ చేయడంతో సోమవారం ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్‌లో నగర ఎంఐఎం నాయకులు ఫిర్యాదు చేశారు. అధ్యక్షుడు మహ్మద్ షకీల్, నగర కార్యదర్శి మహ్మద్ షెహబాజ్, డిప్యూటీ మేయర్ ఇద్రీస్ ఖాన్, జిల్లా అధ్యక్షుడు ఫయాజుద్దీన్, తదితరులు ఉన్నారు.